GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
T MEDIA
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్ : శనివారం- నవంబర్ 30-2024 పేజీలు : 3

## క్రిప్టో కరెన్సీ దగా.. 300 మందికి టోకరా

**టీ మీడియా, నవంబర్ 29,నంద్యాల బ్యూరో**



: నేటి సమాజంలో మోసాలకు కొదవలేదు. అత్యధిక వడ్డీ ఇస్తామని ఆశ చూపి సుమారు రూ.23 కోట్లు వసూలు దండుకున్న ఓ ప్రబుద్ధుడిపై డోన్ పోలీసులు కేసు నమోదు చేశారు. క్రిప్టో కరెన్సీ పేరిట వందలాది మందిని దగా చేసిన వ్యక్తిని డోన్ పోలీసులు అరెస్టు చేశారు. డోన్ డీఎస్పీ పీ.శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం, అనంతపురం జిల్లా గుత్తి మండలం పెద్దవడుగూరు గ్రామానికి చెందిన రామాంజనేయులు అనే వ్యక్తి డోన్ పట్టణంలో ఒక షాపును అద్దెకు తీసుకుని 2021లో కేవ ఇండస్ట్రీస్ ఆర్గానిక్ హెర్బల్ కంపెనీ స్థాపించాడు. ఇదే కంపెనీ పేరిట క్రిప్టో కరెన్సీ చెలామణిని తెరమీదకు తీసుకువచ్చాడు. నూటికి పదిరూపాయల వడ్డీని ఆశ చూపించి భారీ ఆదాయం పేరిట ప్రజలను ఆకట్టుకున్నాడు. సుమారు 300 నుంచి రూ.23 కోట్లు వసూలు చేశాడు. ఇక ఇక్కడే ట్విస్ట్ మొదలైంది. వడ్డీ లేదు, క్రిప్టో కరెన్సీ లేదు. గట్టిగా అడిగిన ఖాతాదారులకు రూ.17 కోట్లుచెల్లించాడు. మిగిలినసొమ్మునురామాంజనేయులు నుంచి వసూలు చేయాలని బాధితులు పోలీసులను కోరారు. డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ భాష విచారణ ప్రారంభించారు. క్రిప్టో కరెన్సీ పేరు మీద ఎంతో వసూలు చేశాడు? ఎవరికి ఎంత చెల్లించాడు? అనే అంశంపై పూర్తి వివరాలు సేకరించారు.

# కొనసాగుతున్న మహా సస్పెన్స్

-మహాయుతి భేటీకి అమావాస్య ఎఫెక్ట్..

**టీ మీడియా, నవంబర్ 29, ముంబై:**



మహారాష్ట్ర సీఎం ప్రకటనే తరువాయి అనుకుంటున్న సమయంలో.. ఒక్కసారిగా మహాయుతి నేతల కీలక సమావేశం రద్దవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. అయితే అమావాస్య కారణంగానే మహాయుతి మీటింగ్ రద్దైనట్లు తెలుస్తోంది. రెండ్రోజులపాటు శుభముహూర్తాలు లేకపోవడం సమావేశాన్ని క్యాన్సిల్ చేసినట్లు సమాచారం అందుతోంది. ఆదివారం రాత్రి ఢిల్లీ లేదా ముంబై ఈ సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. మీటింగ్ రద్దవ్వడంతో షిండే సతారాలోని తన స్వగ్రామానికి వెళ్లిపోయారు. రెండ్రోజులపాటు అక్కడే ఉండి%ూ% ఆదివారం నాటి మీటింగ్‌కు హాజరవుతారంటూ శివసేన నేతలు చెబుతున్నారు. అయితే షిండే ఇంకా అసంతృప్తితో ఉన్నారని పొలిటికల్ సర్కిల్‌లో రకరకాల చర్చలు వినిపిస్తున్నాయి. షిండే అలిగారని%ూ% ప్రభుత్వ ఏర్పాటు చర్యలపై ఆయన అసంతృప్తితో ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. ఇదే విషయంపై ఎమ్మెల్యే, శివసేన అధికార ప్రతినిధి సంజయ్ శిర్సత్ కీలక వ్యాఖ్యలు చేశారు. షిండేకు ఉపముఖ్యమంత్రి పదవి తగదని%ూ% ఇదివరకే ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి అది సరికాదంటూ సంజయ్ అనడం చర్చనీయాంశమైంది. ఇక కూటమిలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పదవులపై ఏకాభిప్రాయం కుదిరినప్పటికీ.. కొన్ని మంత్రి పదవుల కేటాయింపు విషయంలో మిత్రపక్షాల మధ్య ఇంకా స్పష్టత రానట్లు తెలుస్తోంది. గతంలో మాదిరి ఇద్దరు డిప్యూటీ సీఎంలు ఉండనున్నట్లు తెలుస్తోంది. సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా అజిత్ పవార్, షిండేలు పదవులు చేపట్టడం దాదాపు ఖరారు అయినట్లే కనిపిస్తుంది. కేబినెట్‌లో బీజేపీకి 22 బెర్త్‌లు, శివసేనకు 12, ఎన్సీపీకి 9 పోర్ట్‌ఫోలియోలు దక్కే అవకాశం ఉంది. కీలక హోంశాఖను బీజేపీ తన వద్దే ఉంచుకోనున్నట్లు తెలుస్తోంది. అలాగే శివసేనకు పట్టణాభివృద్ధి, ప్రజాపనుల శాఖలు.. ఎన్సీపీకి ఆర్థిక శాఖను కేటాయించే ఛాన్స్ ఉంది. డిసెంబరు 2న ప్రమాణ స్వీకారం ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఏసీబీకి చిక్కిన ల్యాండ్ సర్వేర్ ..

**టీ మీడియా, నవంబర్ 29,నిర్మల్:**



జిల్లాలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. మామడ మండలంలోని కలెక్టర్ కార్యాలయ సముదాయంలో గల సర్వే ల్యాండ్ కార్యాలయంలో శుక్రవారం ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని బుధావర్ పేట్‌కు చెందిన సల్లా హరీశ్‌కుమార్ కు భూమికి సంబంధించి సేత్వార్ ప్రతి, తోంచ్ చిత్రపటం జారీ చేసేందుకు అసిస్టెంట్ డైరెక్టర్ రూ.20 వేలు డిమాండ్ చేశారు. అయితే ఆ యువకుడు ఏసీబీ అధికారాలను ఆశ్రయించారు. ఈ క్రమంలో ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళిక ప్రకారం అటెండర్ ప్రశాంత్, జూనియర్ అసిస్టెంట్ జగదీష్ లను రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి మాట్లాడుతూ.. ల్యాండ్ సేత్వార్ కోసం లంచం తీసుకుంటూ అటెండర్ ప్రశాంత్, జూనియర్ అసిస్టెంట్ జగదీష్ పట్టుబడ్డారని, వారిని కరీంనగర్ కోర్టులో హాజరుపరిచి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సికింద్రాబాద్ సీరియల్ కిల్లర్

- వెలుగులోకి ఒళ్లు గగుర్పొడిచే విషయాలు

**టి మీడియా, నవంబరు 29,హైదరాబాద్:**



ఒంటరి మహిళలు రైల్లో ప్రయాణం చేస్తున్నారా అయితే అలెర్ట్‌గా ఉండండి. ట్రైన్‌లలో ఒంటరిగా ఉన్న మహిళలే అతడి లక్ష్యం.. గొంతు నులిమి చంపి ఒంటి మీద ఉన్న బంగారు నగలు దోచుకెళ్ళడం అతడి నైజాం.. అతడో సైకో కిల్లర్.. తన వైకల్యాన్ని అవకాశంగా మలచుకొని దోపిడీలు, దొంగతనాలు, అత్యాచారాలు, హత్యలకు తెగబడ్డాడు.. జైలు నుంచి విడుదలైన 11 రోజుల్లోనే 5 హత్యలకు పాల్పడినట్టు గుజరాత్ పోలీసులు నిర్ధారించారు. హరియాణాకు చెందిన రాహుల్ జాట్ అలియాస్ భోలు కర్మవీర్ ఈశ్వర్ జాట్ (29) ఆరాచకానికి కర్ణాటక లోని యాద్గిరి రైల్వే స్టేషన్ లో తెలుగు మహిళ రమణమ్మ బలయ్యారు. రాహుల్ జాట్ అయిదో ఏట పోలియో బారిన పడటంతో ఎడమకాలికి వైకల్యం ఏర్పడింది. 2018–19లో అతనిపై ట్రక్ దొంగతనం, ఆయుధాల రవాణాపై రాజస్థాన్, హరియాణా, యూపీ, ఉత్తరాఖండ్ లో కేసులున్నాయి. ఓ కేసులో జోద్పూర్ పోలీసులు అతన్ని జైలుకు పంపారు. విడుదలయ్యాక ఈ నెల 14న ఉద్వాడలో పట్టాల పక్కన నడుచుకుంటూ వెళ్తున్న యువతి(19)ని మామిడితోటలోకి లాక్కెళ్లి హత్యాచారానికి పాల్పడ్డాడు. సైకో కిల్లర్ హత్య చేయాలనుకున్నప్పుడు రైలెక్కుతాడు. ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుంటాడు. అక్టోబరులో మహారాష్ట్ర సోలాపూర్ స్టేషన్లో మహిళను, కైతర్ ఎక్స్ ప్రెస్లో ఓ వృద్ధుడిని, హౌరా స్టేషన్ సమీపంలో హతమార్చాడు. కర్ణాటకలోనూ ఓ ప్రయాణికురాలిని హత్య చేశాడు. పుణె-కన్యా కుమారి ఎక్స్ ప్రెస్ లోనూ ఓ మహిళతో మాటలు కలిపి గొంతుకుతాడు బిగించి చంపేశాడు. వరుస హత్యలతో అప్రమత్తమైన మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, కర్ణాటక, గుజరాత్ పోలీసులు

మిగతా 2 లో

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

-నిరుపేదలకు తొలిప్రాధాన్యత

-సమీక్ష చేసిన సీఎం రేవంత్

**టీ మీడియా,నవంబర్ 29,హైద్రాబాద్ బ్యూరో :**



ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమి లేని వారు, పారిశుద్ధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యత క్రమాన్ని ఎంచుకోవాలని చెప్పారు.
మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విధివిధానాలు, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై సీఎం ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించి పలు సూచనలు చేశారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యత ఇస్తున్న కారణంగా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయాలి. అందుకోసం అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలి. ముఖ్యంగా ఇందిరమ్మ యాప్‌లో ఎలాంటి లోపాలు, లోటుపాట్లు లేకుండా చూడాలి. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలి. లబ్దిదారులు ఎవరైనా ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకోవాలని ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలి. ఈ పథకం సమర్థవంతంగా కొనసాగించడానికి గృహ నిర్మాణ శాఖలో అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించుకోవాలి.

## వాడ వాడలా దీక్షా దివస్

కెసిఆర్ దీక్షకు 15 ఏళ్లు

చిత్ర పటానికి పాలాభిషేకం

**టీ మీడియా, నవంబర్ 29, హైదరాబాద్ :**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి 15 ఏళు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ జరుపుకుంటున్నారు ఈ సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. కరీనగర్ లోని తెలంగాణ భవన్ లో జరిగిన కార్యక్రమానికి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హాజరయ్యారు.. ముందుగా ఆయన ఎల్ఎండి వద్ద కేటీఆర్ అమరవీరుల స్థూపానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం బిఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కెసిఆర్ చిత్రపటానికి కెటిఆర్ పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, మండల వైస్ చైర్మన్ బండ ప్రకాష్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావు, మాజీ మేయర్ రవీందర్ సింగ్ తో పాటు పెద్ద సంఖ్యలో బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సిద్దిపేటలో..**

సిద్ధిపేటలో మాజీ మంత్రి హరీష్‌రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని రంగదాంపల్లిలో అమరులవీరుల స్థూపం దగ్గర అంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వివిధ జిల్లాలలో**

సంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే అనిల్ యాదవ్, జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జి గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ జరిపారు. వరంగల్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. నల్లగొండ జిల్లా క్లాక్ టవర్ సెంటర్‌లో జిల్లా ఇన్‌చార్జి మన్నెం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో దీక్షా దివస్ కార్యక్రమం జరిగిందిమహబూబాబాద్ జిల్లాలో మాజీ మంత్రి

మిగతా 2 లో



## పోర్ట్ లోకి రేషన్ బియ్యం

అధికారులను నిలదీసిన పవన్ కల్యాణ్

**టి మీడియా, నవంబరు 29,కాకినాడ:**



కాకినాడలోని యాంకరేజ్ పోర్టులో రేషన్ బియ్యం ఎలా వచ్చాయంటూ అధికారులను నిలదీశారు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ పోర్ట్ నుంచి రేషన్ బియ్యం ఇంత అక్రమ రవాణా జరుగుతుంటే ఏం చేస్తున్నారని పోర్ట్

మిగతా 2 లో

## దూసుకొస్తున్న తుఫాను.

-తెలంగాణాలోనూ భారీవర్షాలు.

**టీ మీడియా, నవంబర్ 29,హైదరాబాద్ బ్యూరో**

:తెలంగాణ రాష్ట్రంలో ఒకపక్క చలి తీవ్రత పెరిగి చలిగాలులు వీస్తున్న సమయంలో మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని జిల్లాలలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. నైరుతి బంగాళాఖాతంలోని తీవ్రవాయుగుండం నెమ్మదిగా కదులుతోందని, గడచిన ఆరు గంటల్లో గంటకు రెండు కిలోమీటర్ల వేగంతో కదులుతోందని ఐఎండి పేర్కొంది.

**తుఫానుగా తీవ్ర వాయుగుండం**

చెన్నైకి 480 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైన ఈ తీవ్రవాయుగుండం రాగల 12 గంటలలో శ్రీలంక తీరాన్ని దాటి ఉత్తర వాయువ్య దిశగా పయనం అవుతుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ తీవ్ర వాయుగుండం రేపు ఉదయం తుఫానుగా మారే అవకాశం ఉందని తమిళనాడు పుదుచ్చేరి తీరాల సమీపంలో నవంబర్ 30వ తేదీ ఉదయం మహాబలిపురం కారైకల్ మధ్య తీరం దాటే అవకాశం ఉందని తాజా బులెటిన్లో వెల్లడించింది.

**మూడు రోజులపాటు వర్షాలు**

దీంతో తెలంగాణ రాష్ట్రంలో పలు జిల్లాలలో నవంబర్ 30 తేదీ నుంచి డిసెంబర్ రెండవ తేదీ వరకు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అయితే రేపటి నుంచి పలు జిల్లాలలో వర్షాలు కురుస్తాయని చెప్పిన వాతావరణ కేంద్రం వర్షాలు కురిసే జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

మిగతా 2 లో



## డేరాల మాటున ఖాకీల దందా..

-స్పా సెంటర్ల నుండి డబ్బులు

-విచారణలో విస్తుపోయే వాస్తవాలు!

**టి మీడియా, నవంబరు 29,హైదరాబాద్:** హైదరాబాద్‌లోని స్పా సెంటర్లలో చీకటి దందాకి ఏమాత్రం ఫుల్‌స్టాప్ పడడంలేదు. స్పా ముసుగులో జరుగుతున్న దందాపై వేట కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా.. స్పా సెంటర్లపై దాడి చేసి, ముఠా గుట్టురట్టు చేయడంతో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. హైదరాబాద్ మహానగరంలోని స్పా సెంటర్ల ముసుగులో దందాలకు కొందరు ఖాకీలే పాల్పడుతున్నట్లు తేలింది. విషయం ఉన్నతాధికారుల దృష్టికి చేరడంతో చర్యలు మొదలుపెట్టారు. స్పా సెంటర్ల ముందు తమ అనుచరులను ఉంచి వెనక దందాలు నడిపిస్తున్నారట కొందరు పోలీసులు. స్పా సెంటర్ల నుండి డబ్బులను దండుకుంటున్నారట. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లేసరికి వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.
తాజాగా మాదాపూర్‌లోని ఓ స్పా సెంటర్‌పై దాడులు చేసిన పోలీసుల దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సదరు స్పా సెంటర్ వెనుక ఓ హోంగార్డు ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం. దీంతో ఈ అంశాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు పోలీసులు. ఇదిలా ఉంటే, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పా ముసుగులో గలీజ్ దందాలను నడిపిస్తున్న సెంటర్‌పై దాడులు చేశారు. పోలీసులు విచారణ చేయగా దాని వెనక

మిగతా 2 లో

## ఆర్థిక సంస్కరణలకు మరింత ఊతం

-పార్లమెంటులో కీలక బిల్లులు

**టీ మీడియా, నవంబర్ 29, ఢిల్లీ:**



వ్యవసాయ సంస్కరణల విషయంలో కాస్త వెనక్కి తగ్గినప్పటికీ, ఇతర ఆర్థిక సంస్కరణల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం అలసత్వం వహించడంలేదు. ఈ శీతాకాల సమావేశాలలో, ఆర్థిక, విద్యుత్ రంగానికి సంస్కరణల మార్గాన్ని వేగవంతం చేసింది. ఈ సమావేశాల్లో ఆరు బిల్లులను ప్రభుత్వం సమర్పించబోతోంది. భారతదేశాన్ని ప్రపంచ ప్రమాణాలతో సరిచేయడానికి , ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి వ్యూహాత్మక సమగ్రతను లక్ష్యంగా ఈ బిల్లులను పార్లమెంటు ముందుకు తీసుకువస్తోంది. ఆర్థిక వృద్ధి, ఆధునీకరణ, ఉద్యోగాల కల్పన, సుస్థిరతపై దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో బిల్లులను

మిగతా 2 లో

## పోటు ప్రసాద్ అజరామరుడు

కమ్యూనిస్టుకుపర్యాయ పదం

-సంతాప సభలో వక్తలు

**టీ మీడియా, నవంబర్ 29,నవంబర్29, ఖమ్మం :**





త్యాగాలకు చిరునామాగా, పోరాటాలకు బాసటగా ఉద్యమ పదాన చిరస్థాయిగా నిలిచిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అజరామరుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఎర్ర జెండా ఉన్నంత కాలం పోరాడే వారి ప్రతి గుండెల్లోనూ పోటు ప్రసాద్ చిరస్థాయిగా నిలిచి ఉంటారని ఆయన తెలిపారు. బుధవారం మరణించిన పోటు ప్రసాద్ సంతాప సభ శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ అసలైన కమ్యూనిస్టుకు పర్యాయ పదంగా పోటు ప్రసాద్ నిలిచారని కమ్యూనిస్టు ఎలా ఉండాలో, ఎలా పనిచేయాలో ప్రసాద్ అలా పనిచేశారని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమం నిస్సేజంలో ఉన్నప్పుడు ఒక స్ఫూర్తిని రగిల్చిన అమరుడు ప్రసాద్ అన్నారు. చాలా మంది కమ్యూనిస్టుగా జీవించాలని ఆశపడేలా, తాపత్రయపడేలా ప్రసాద్ జీవితం సాగిందని కూనంనేని తెలిపారు. ఇబ్బందులకు ఎదురెళ్లడమే ఆ కుటుంబానికి తెలుసని ఒక సంపన్న కుటుంబంలో జన్మించి పేదల కోసం అష్ట కష్టాలు పడిన ఒక త్యాగమయ కుటుంబం పోటు ప్రసాద్ దన్నారు. నాయనమ్మ ఎర్రమ్మ, తండ్రి రాఘవయ్య వారసత్వాన్ని పునికిపుచ్చుకుని పోరాట వారసుడిగా పోటు ప్రసాద్ విద్యార్థి, ట్రేడ్ యూనియన్ రంగాలలో పనిచేసి ఎన్నో సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. ఏ పని అప్పగించినా పట్టుదలతో, కసితో పనిచేసి విజయాన్ని సాధించేవాడని సమకాలిన రాజకీయాలలో సైద్ధాంతిక అవగాహన కలిగి సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన అతి కొద్ది మందిలో పోటు ప్రసాద్ ఒకరన్నారు. నాటి విద్యార్థి ఉద్యమం నుండినుంచి

మిగతా 2 లో

## కూటమిపై వ్యతిరేకత మొదలైంది..

-ప్రజల తరఫున పోరాటం

-మాజీ సీఎం వైఎస్ జగన్ పిలుపు



3లో

## రిషితేశ్వరి ఆత్మహత్య కేసు కొట్టివేసిన కోర్టు

3లో

